# విద్యార్థుల మేధాశక్తిని వెలికితీసేందుకు కంప్యూటర్ అవగాహన

## –ఐటీడీఏ పీవో రాహుల్



*భద్రాచలం, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):*


గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుకునే బాల, బాలికలకు చదువుతో పాటు కంప్యూటర్ ద్వారా మేధాశక్తిని, వారిలో దాగిన ప్రతిభను వెలికితీసేలా కంప్యూటర్లను అందించి అవగాహన కల్పించడం. జరుగుతుందని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం పీఎంఆర్సీలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయడానికి కొనుగోలు చేసిన కంప్యూటర్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. 5 మంచి 9 తరగతుల విద్యార్థుకు కంప్యూటర్ ద్వారా ప్రత్యేకంగా ఆన్లైన్ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కంప్యూటర్ బేస్లెవల్,

మిగతా 2 లో...





మంగళవారం | 11 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 6


## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

# వెదురు సాగు ... రైతుల ఇంట సిరుల పంట

*కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 10, ప్రజాజ్యోతి*

వెదురు సాగు చేయడం వల్ల రైతుల ఇంట సిరుల పంట పండినట్టేనని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం మినీ సమావేశ మందిరంలో ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చంద్రుగొండ, ములకలపల్లి, గుండాల మండలాల ఏపిఎం లు, ఏపీవోలు, సీసీలు, ఎఫ్ పి సీలు, వివోఏసీలు, అటవీ శాఖ సిబ్బంది కి వెదురు పెంపకం పై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6 లక్షల 18 వేల వెదురు సాగు లక్ష్యంని కచ్చితంగా చేరుకోవాలని అందుకుగాను ఇండస్ట్రీస్ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారు మన జిల్లాలో వెదురు సాగు చేయడానికి సులభమైన పద్ధతులు, వివిధ రకాల వెదురు సాగు, వెదురు సాగు వల్ల ఉపయోగాలు, వెదురు ఉత్పత్తులు తదితర వాటి మీద రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొత్తగూడెం జిల్లాలో చంద్రుగొండ, ములకలపల్లి ,గుండాల మండలాలలోని భూములు వెదురు సాగుకు ఎంతో

మిగతా 2 లో...

# గిరిజనుల జీవనోపాధికి సహాయ, సహకారాలు

## –గిరిజన దర్బార్ లో పీవో రాహుల్



*భద్రాచలం, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):*

అర్హులైన ప్రతి గిరిజన కుటుంబం జీవనోపాధి పెంపొందించుకునేందుకు ఐటీడీఏ పూర్తిస్థాయిలో సహాయ, సహకారాలు అందిస్తుందని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో ఆదివాసీ గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి ఆర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవాటిని వెంటనే పరిష్కరించి మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు పంపి గిరిజన కుటుంబాలకు జీవనోపాధి పెంపొందించేందుకు యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. పోడు భూములు, వ్యక్తిగత సమస్యలు, స్వయం

మిగతా 2 లో...

# భద్రాచలం ఐటీడీఏలో రేపు జాబ్ మేళ

5 లో...

# హెల్మెట్ బరువు కాదు.. బాధ్యత : ఎంవీఐ



*భద్రాచలం, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి ):*

వాహనదారులకు హెల్మెట్ అనేది రక్షణతో కూడిన బాధ్యత అని బరువు కాదని ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య అన్నారు. సోమవారం భద్రాచలం యూనిట్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన వాహనదారులు, డ్రైవర్లకు నన్ను ధరించు నిన్ను రక్షిస్తా అనే సందేశంతో హెల్మెట్ ధరించడం

మిగతా 2 లో...



# గిరిజన యువత స్వశక్తిగా, సక్రమ మార్గంలో ఎదగాలి

## సంతోష్ చౌహాన్

*చర్ల, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి)*

ఆదివాసి గ్రామాల్లోని యువతీ యువకులు, స్వశక్తిగా సక్రమ మార్గంలో తమ కాళ్లపై తాము నిలబడి భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలని సిఆర్పిఎఫ్ 81 బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ సంతోష్ చౌహన్ పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని మారుమూల గ్రామమైన చెన్నాపురం గ్రామంలో సోమవారం నాడు సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా గిరిజన యువతి యువకులకు కార్ డ్రైవింగ్ , పుట్టగొడుగుల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించడానికి చెన్నపురం క్యాంప్ ఇన్చార్జి సురేష్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఆర్పిఎఫ్ 81 బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్

మిగతా 2 లో...

## యువతిపై ఆటో డ్రైవర్ అత్యాచార యత్నం

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి :**

నిర్మానశ ప్రాంతంలో గొత్తికోయ యువతిపై ఓ ఆటో డ్రైవర్ అత్యాచార యత్నానికి పాల్పడ్డ సంఘటన సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలో అనిశెట్టి పల్లి ప్రాంతంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే అనిశెట్టిపల్లి జాతీయ ప్రధాన రహదారి పక్కన ఉన్న నిర్మానుశ ప్రాంతంలో గొత్తి కోయ యువతిపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఆ క్రమంలో తప్పించుకుని పారిపోతున్న యువతిపై ఆటో డ్రైవర్ కత్తితో ఆమె పైకి దాడికి దిగారు. దీంతో అపస్మారక స్థితిలో ఉన్న యువతిని స్థానికులు గమనించచి తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని ఆ యువతిని ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న లక్ష్మీ దేవిపల్లి ఎస్ ఐ రమణారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయండి

### గ్రీవెన్స్ లో కలెక్టర్ కు గొత్తి కోయల వినతి



**లక్ష్మి దేవి పల్లి, ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి :**

లక్ష్మి దేవి పల్లి మండలం లో నివాసం ఉంటున్న మాకు కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరుతూ లక్ష్మీదేవి పల్లి మండలం ప్రజలు సోమవారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. లక్ష్మీదేవి పల్లి మండలం గట్టు మల్ల గ్రామ పంచాయతీ పరిధిలోని గంగమ్మ కాలనీ చెందిన కొయ్య కమ్యూనిటీకి చెందిన ప్రజలం. మేము గత 15 సంవత్సరాల నుండి గంగమ్మ కాలనీలో నివాసం ఉంటున్నామని, గట్టు మల్ల గ్రామానికి, మా గ్రామానికి మధ్య 3 విద్యత్ స్తంభాలు అవసరమని, మా పిల్లలకు ఆధార్ కార్డు కోసం ఆధార్ కేంద్రాలకు వెళితే జనన ధ్రువీకరణ పత్రం అడుగుతున్నారని తెలిపారు. ఎప్పటికి వరకు జనన ధ్రువీకరణ పత్రం తీసుకోలేదని, మా యందు దయ వుంచి మాకు విద్యుత్ సరఫరాతో పాటు మా పిల్లలకు ఆధార్ కార్డులు ఏర్పాటు చేసే విధంగా అవకాశం కల్పించాలని కోరారు స్పందించిన అధికారులు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల రాము. పవన్ కళ్యాణ్. స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తులు ఉన్నా ఐపి దాఖలు ఎలా ?

### మాకు న్యాయం చేయండి

### సబ్ కలెక్టర్ ఎదుట మొరపెట్టుకున్న చీటి బాధితులు





**కొత్తగూడెం మునిసిపాలిటీ , ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి :**

బోలేడన్ని ఆస్తులు ఉన్నప్పటికీ తీసుకున్న అప్పులు చెల్లించలేక ఎగనామం పెట్టేందుకు ఐపి దాఖలు పెట్టడం అన్యాయమని ఐపి పెట్టిన వ్యక్తి నుంచి తమకు రావల్సిన డబ్బులు ఇప్పించాలని మొరపెట్టుకుంటూ సోమవారం జిల్లా సబ్ కలెక్టర్ ఎదుట బాధితులు మొరపెట్టుకున్నారు. అనంతరం సంబంధిత వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం రైతుబజార్ వద్ద ఉన్న ఫర్నీచర్ షాప్ నడుపుతూ హనుమంతు వెంకటరమణ అనే వ్యక్తి చీటీలు, వడ్డీ వ్యాపారం నిర్వహించారు. సదరు వ్యక్తిని నమ్మిన కొందరు దాచుకున్న సొమ్మును చీటీల రూపంలో చెల్లించారు. దీంతో సదరు వ్యక్తి చీటీ డబ్బులతో కూడబెట్టిన ఆస్తులు ఉన్నప్పటికీ తాను చెల్లించలేనని కోర్టులో ఐపి దాఖలు చేశారు. దీంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తూ సదరు వ్యక్తి ఐపి దాఖలు చేయాల్సిన అవసరం లేదని, అతనికి కావల్సిన ఆస్తులు ఉన్నాయని పూర్తి స్థాయిలో అధికారులు విచారించి, తమకు రావల్సిన డబ్బులు ఇప్పించాలని సబ్ కలెక్టర్ ఎదుట వేడుకున్నారు.

## విద్యార్థుల మేధాశక్తిని వెలికితీసేందుకు కంప్యూటర్ అవగాహన

(మొదటి పేజీ తరువాయి...)

ఎక్సెల్ వర్డ్స్, మెయిల్స్, టైపింగ్, గేమ్స్, పజిల్స్, మైన్స్వర్క్, ప్రోగ్రామ్, పెయింటింగ్స్, కార్టూన్స్ ఇతర కంప్యూటర్ నాలెడ్జ్కు సంబంధించి అంశాలు విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 90 కంప్యూటర్లు పాఠశాలలకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. పాఠశాల పేరు, గ్యారెంటీ కార్డు అందించి ఆ పాఠశాల కంప్యూటర్ నిర్వహణ చేసేవారికి అందించి రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని డీడీని ఆదేశించారు. విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు రాజేష్, శేఖర్, రామ్ కుమార్ పాల్గొన్నారు.

**గోడలపై కళాకృతుల చిత్రాలు చిత్రీకరించాలి: పీవో రాహుల్**

ఆదివాసీ గిరిజన తెగల సంస్కృతితో పాటు జీవన విధానానికి సంబంధించి కళాకృతుల చిత్రాలను అందంగా గోడలపై చిత్రీకరించాలని పీవో రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ ప్రాంగణంలో గిరజన మ్యూజియాన్ని ఆయన సందర్శించి గిరిజన కల్చర్కు సంబంధించి పెయింటింగ్ చిత్రాలను పరిశీలించారు. చిత్రాలు చిత్రీకరించే క్రాఫ్ట్ టీచర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. మ్యూజియం సందర్శనకు వచ్చే పర్యాటకులకు మ్యూజియం లోనికి వచ్చేముందే కళాఖండాలు ఆకర్షించేలా ఉండాలన్నారు. గిరిజన జీవన విధానం ఉట్టిపడేలా గిరిజన మహిళల దుస్తుల అలంకరణ, కట్టు, బొట్టు, గిరిజన రైతుల పంటల సాగు, కులవృత్తి, పూజా విధానం, అన్నితెగల గిరిజనుల పండుగలు, ఇలవేల్పుల దేవతామూర్తుల చిత్రాలు ఆకట్టుకునేలా చిత్రీకరించాలన్నారు. చిన్నారులు ఆడుకునే బాక్స్ క్రికెట్ గ్రౌండ్ విశాలంగా 20 రోజుల్లో పూర్తి స్థాయిలో నిర్మాణం కావాలని స్పోర్ట్స్ అధికారి గోపాలరావుకు సూచించారు.

## గిరిజనుల జీవనోపాధికి సహాయ, సహకారాలు

(మొదటి పేజీ తరువాయి...)

ఉపాధి పథకాల రుణాలు, పట్టాభూములకు రైతుబంధు, జీవనోపాధి పెంపొందించేందుకు ఆర్థికసాయం, ట్రైకార్ సబ్సిడీ రుణాలు, ఇసుక సొసైటీల ఏర్పాటుకు, సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఇప్పించడానికి, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక సాయం, గురుకులం సీట్లు, పై చదువులకు ఆర్థికసాయం కోసం అర్జీలు వచ్చినట్లు తెలిపారు. గిరిజనదర్బార్లో వచ్చిన అర్జీలు ఆన్లైన్ చేయించి ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి ప్రతి గిరిజన కుటుంబానికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్రాజ్, ఏవో సున్నం రాంబాబు, డీడీ మణెమ్మ, ఈఈ చంద్రశేఖర్, ఎన్టీసీ రవీంద్రనాథ్, ఎస్వో ఉదయ్ భాస్కర్ , ఏపీవో పవర్ వేణు, ఆర్వోఎస్ఆర్ డీటీ లక్ష్మినారాయణ, ఉద్యాన అధికారి ఉదయ్కుమార్, ఎన్టీఆర్ డిటి మణిధర్, డీఎం జీసీసీ సమ్మయ్య, మేనేజర్ ఆదినారాయణ, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, హెచ్ఎవో లింగానాయక్, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, జేడీఎం హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ బరువు కాదు.. బాధ్యత : ఎంవీఐ

(మొదటి పేజీ తరువాయి...)

వల్ల కలిగే ప్రయోజనాలను, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడిపితే ప్రాణాల నుంచి కాపాడటమే కాకుండా కుటుంబం ఓ పెద్ద దిక్కును కోల్పోకుండా ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ వాహనపత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని. లైసెన్స్ లేకుండా వాహనం నడపవద్దని, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనం నడపకూడదని రోడ్డు భద్రత నియమాలపై ఆయన వాహనదారులకు అవగాహన కల్పించారు హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన యువత స్వశక్తిగా, సక్రమ మార్గంలో ఎదగాలి: సంతోష్ చౌహాన్

(మొదటి పేజీ తరువాయి...)




సంతోష్ చౌహాన్ చిన్నాపురం గ్రామంలో ఉన్న సిఆర్పిఎఫ్ 81 బెటాలియన్ క్యాంపు వారి ఆధ్వర్యంలో 2025 సంవత్సరకు సివిక్ యాక్షన్ ప్రోగ్రాం లో భాగంగా గిరిజన నిరుద్యోగ యువతి యువకులకు స్వయం సమృద్ధి అభివృద్ధి చెందాలని దృఢ సంకల్పంతో చిన్నాపురం గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. . ఈ సభలో డిప్యూటీ కమాండెంట్ సంతోష్ చౌహాన్ మాట్లాడుతూ గ్రామాలలో ఉంటున్న నిరుద్యోగ యువతీ యువకులు తమ కాళ్ల పై తాము నిలబడటం కోసం తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రోత్సహించడంలో భాగంగా తమ 81 బెటాలియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో చదువుకున్న యువతీ యువకులు వివిధ విభాగాలలో తమ నైపుణ్యాన్ని అభివృద్ధి పెంచుకోవడానికి ముందుకు రావాలని కోరారు.గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా నిరంతరా యంగా ఉపాధి కల్పన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వపరంగా అందించే అవకాశాలను సద్విని యోగపరుచుకోవాలని అన్నారు.ప్రతి సంవత్సరం వివిధ రూపాలలో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్య వైద్యం సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా బృహత్తరమైన కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు వీటిని సద్వినియోగపర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పాపురం మాజీ సర్పంచ్ కె కన్నారావు, ఎన్జీవో లు నిదానపల్లి ప్రసాద్, దామెర ఆదినారాయణ లు పాల్గొని ప్రసంగించారు ఈ 81 బెటాలియన్ వారు చెన్నాపురం క్యాంపు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలను అంది పుచ్చేందుకోసం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని అభినందించారు, తమ ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇంటి వద్దకే పరిమితమైన యువతి యువకులకు వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు స్వచ్ఛందంగా తమ సహకారం అందిస్తూ కార్యక్రమాలు నిర్వహించడం అభినందించినదిగా కొనియాడారు. వచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ , సి ఆర్ పి 81 బెటాలియన్ సిబ్బంది మరియు గిరిజన యువతి యువకులు పాల్గొన్నారు.

## వెదురు సాగు చేసే రైతుల ఇంట సిరుల పంట

(మొదటి పేజీ తరువాయి...)



అనుకూలమని, అదేవిధంగా సాగుకు అవసరమైన నీటి వసతులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఎవరైతే ఐదు ఎకరాల వ్యవసాయం చేస్తూ బోరు సౌకర్యం వున్న ఆ టువ ంటి రైతులు ఒక ఎకరం వెదురు సాగు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పెద్ద రైతులు వారికున్న భూముల్లో ఒక ఎకరం చిన్న రైతులు అర ఎకరం లోనైనా వెదురు సాగు చేపట్టాలని దాని ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి చెందుతారు అన్నారు. మునగ, వెదురు సాగు అన్ని సమస్యలకు పరిష్కారమని కలెక్టర్ అన్నారు. మునగ సాగు ద్వారా స్వల్ప కాలంలోనే ఆదాయం సమకూరుతుందని, వెదురు సాగు ద్వారా ఎఫ్ డి లా ఒక్కసారి పెట్టుబడితో నిరంతర ఆదాయం చేకూరుతుందన్నారు. వెదురు ను ఉపయోగించి కేవలం ఫ్లోరింగ్ , ప్యానలింగ్ మాత్రమే కాకుండా ఇప్పుడు థర్మల్ విద్యుత్ కేంద్రాలలో బొగ్గు వినియోగంతో ఎక్కువ వాయు కాలుష్యం ఏర్పడుతుందని, దానికి బదులు వెదురు గుళికలు వినియోగించడం జరుగుతుంది అన్నారు. తద్వారా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు భారీగా వెదురు గుళికలు అవసరం పడుతున్నాయని, ఈ అవసరమే వెదురు సాగును లాభాల బాటలో నడిపించనుంది అని తెలిపారు. అంతేకాకుండా నంద్యాలలో పెద్ద సిమెంట్ ఫ్యాక్టరీ వారు వెదురు కొనుటకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కొత్తగూడెం జిల్లాలో ఆయిల్ సాగుకు సమానంగా వెదురు సాగు చేపట్టాలని, ఆ దిశగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ఆదివాసీల అభివృద్ధికి వెదురు సాగు ఒక్కటే మార్గమని వెదురు సాగు ద్వారా ఆదివాసీల సాంప్రదాయ వస్తువుల తయారీ చేపట్టవచ్చని, అదేవిధంగా పోడు వ్యవసాయంలో వెదురు సాగు చేపట్టేలా అటవీశాఖ అధికారులు ఆదివాసీలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ రమ్య, డాక్టర్ శ్రీకాంత్, ఆపరేషన్ మేనేజర్లు అమృత, అక్షయ్, టెక్నికల్ మేనేజర్ కుసుమకుమారి, మూడు మండలాల అవి శాఖ అధికారులు, ఏ పీ ఎం లు, ఏపీవోలు, సీసీలు, ఎఫ్ పి సి లు, వివో ఏసీలు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్





**కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి**

సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆయన ఆదేశించారు. గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు.... లక్ష్మీదేవి పల్లి మండలం గట్టు మల్ల గ్రామపంచాయతీ పరిధిలోని గంగమ్మ కాలనీకి చెందిన గిరిజన ప్రజలు గత 15 సంవత్సరాలుగా గంగమ్మ కాలనీలో నివాసముంటున్నామని, గట్టు మల్ల గ్రామానికి గంగమ్మ కాలనీకి మధ్య విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, తమ పిల్లల ఆధార్ కార్డు జారీ చేయడానికి జనన ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సిందిగా అధికారులు సూచించారని, కానీ తమకు ఆ విషయం తెలియక ఇప్పటివరకు జనన ధ్రువీకర పత్రాలు తీసుకోలేదని కావున మా సమస్యను పరిష్కరించి తమ పిల్లలకు ఆధార్ ధ్రువీకరణ పత్రాలు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఈ ఈ ఎన్పీడీసీఎల్ ,డి సెక్షన్ సూపర్డెంట్ కు కలెక్టర్ ఎండార్స్ చేశారు. అదే విధంగా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని కూలీ లైన్ లో నివాసం ఉంటున్న పరిమళ్ళ సుదర్శన్ రావు తన ఇంటి పట్టా రెగ్యులైజేషన్ లో తన కున్న ఇంటి పూర్తి విస్తీర్ణం 128 చదరపు గజాలు కాగా 58.99 చదరపు గజాలు అని డీడ్ ఆఫ్ కన్వీనియన్స్ పట్టా ఇచ్చినారని, కావున సవరణ చేసి డీడ్ ఆఫ్ కన్వీనియన్స్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం కొత్తగూడెం తాసిల్దార్ కు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఎండార్స్ చేశారు. కాగా పాల్వంచ మండలం జగన్నాధపురం లో నివాసం ఉంటున్న బానోత్ లక్ష్మి తన భర్త అనారోగ్యం కారణం చేత మరణించారని, వితంతువు అయిన తనకు కుటుంబ పోషణ భారంగా ఉందని తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కు ఎండార్స్ చేశారు, అదేవిధంగా జూలూరుపాడు మండలం జిపిఎస్ ట్రైబల్ వెల్ఫేర్ ఎల్.ఎల్.బి తండ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మంచినీటి, విద్యుత్, ఫ్లోరింగ్ , మరుగుదొడ్లు మరమ్మతులు చేసి ఉన్నామనీ, నేటి వరకు పనులకు సంబంధించిననిధులు మంజూరు కాలేదని కాంట్రాక్టర్ రాములు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం వివో ఐ టి డి ఏ కు ఎండార్స్ చేశారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కార్మిక పక్షపాతి ఏఐటియుసి




**ఇల్లందు, ఫిబ్రవరి 10, ప్రజాజ్యోతి:**

కార్మిక పక్షపాతి ఏఐటియుసి అని ఆ సంఘ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ లు స్పష్టం చేశారు. సోమవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఇల్లందు ఎస్ అండ్ పీసీ నూతన కార్యవర్గం పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఇల్లందు ఎస్ అండ్ పీసీ ఎస్ఎస్ఓ అంజిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన కమిటీని పరిచయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటికి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ కార్మికుల సమస్యలపై నిత్యం స్పం దించాలని భాద్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఫిట్ కార్యదర్శితో పాటు 11 మంది పిట్ డెలిగెట్స్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం లో ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, దాట్ల వెంకటేశ్వర్లు, టి. కామరాజు, రామస్వామి, హూసేన్, ఎస్. రవి, సురేష్ బాబు, నజీరుద్దిన్, ఎస్. తిరుపతి, జమీల్, వాసం వెంకటేశ్వర్లు, పాపారావు, ఆర్. జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వే పకడ్బందీగా చేయాలి

### డివిజన్ అధికారినరసింహ రావు

**జూలూరుపాడు పిబ్రవరి 10( ప్రజా జ్యోతి )**

మండల పరిధిలో పాపకొల్లు జూలూరుపాడు కాకర్ల మాచినపేట వ్యవసాయ క్లస్టర్లను సోమవారం కొత్తగూడెం డివిజన్ వ్యవసాయ ఉప వ్యవసాయ అధికారి నరసింహారావు జూలూరుపాడు మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ తో కలిసి సందర్శించారు. మండల పరిధిలోని నాలుగు క్లస్టర్లలో జరుగుతున్న డిజిటల్ క్రాఫ్ట్ సర్వేను ఆయన పరిశీలించారు పంటల నమోదు సరిగా చేస్తున్నారా, లేదా పంటల నమోదు కచ్చితంగా ఉందా ఉందా అనే విషయాలపై ఆరా తీశారు పకడ్బందీగా చేయాలని భవిష్యత్తులో పంటలు నమోదును బట్టి రైతు భరోసా కార్యక్రమం నిర్వహించే ప్రక్రియ జరుగుతున్నందున డిజిటల్ క్రాప్ సర్వే(DCS) సమగ్రంగా జరగాలని సర్వేలో ఎలాంటి లోటుపాట్లు జరగరాదని AEO లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మాచినపేట కాకర్ల పాపకొల్లు ఏఈవోలు ఎంఏ గౌస్ గోపికృష్ణ, సరిత ,విజయభానులతోపాటు రైతులు పాల్గొన్నారు.



## చలి వేంద్రాన్ని ప్రారంభించిన సీఐ తాటిపాముల సురేష్

**టేకులపల్లి, ఫిబ్రవరి 10,ప్రజాజ్యోతి :**

మండలంలోని బోరింగ్ తండా గ్రామంలో రాజస్థాన్ హోటల్స్ సుందర్ సింగ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమేపీ వేసవికాలం రాబోతున్న సమయంలో ఒక మంచి ఆలోచన చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్నం పెట్టలేకపోయినా గుప్పెడు నీలనైనా అందిద్దామని ఒక ముందుకు వచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన రాజస్థాన్ హోటల్ యజమాని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీమా,భూక్య శ్రీను, కిషన్, బుక్కా చిన్ను తదితరులు పాల్గొన్నారు.



## ఐఎన్టియుసిని విమర్శించడం రాజిరెడ్డికి తగదు

**ఇల్లందు, ఫిబ్రవరి 10, ప్రజాజ్యోతి:**



ఐఎన్టియుసిని, ఆ సంఘ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ను విమర్శించడం టీబీజీకేఎస్ నేత మిర్యాల రాజిరెడ్డికి తగదని ఐఎన్టియుసి ఇల్లందు ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కార్మికుల చెందాల డబ్బుల కోసం జైలుకెళ్ళిన రాజిరెడ్డి ఐఎన్టియుసి, జనక్ ప్రసాద్ ను విమర్శించడం ఏమటని ప్రశ్నించారు. గతంలో నీకు, కేంగర్ల మల్లయ్యలకు మధ్య బల నిరూపణ జరిగినప్పుడు ఐఎన్టియుసి నేతల వద్దకు వెళ్లి బ్రతిమిలాడిన విషయం మర్చిపోయావా అని గుర్తు చేశారు. సింగరేణిలో నీవు వచ్చిన తర్వాత భారీగా అవినీతికి పాల్పడ్డావని, స్వయంగా అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే సైతం తనకు మా పార్టీ, యూ నియన్ కు ఎలాంటి సంబంధం లేదని పత్రిక ముఖంగా పేర్కొన లేదా అని ప్రశ్నించారు. సింగరేణిలో మెడికల్ బోర్డు దందాలో రూ. లక్షలను దండుకున్నాడని ఆరోపించారు. గత 10 ఏళ్ల కాలంలో నీ చేతకాని తనం వల్లనే సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగి నేడు సింగరేణి సంస్థ ఉనికి కోల్పోయే పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డదని ఆరోపించారు. సింగరేణి క్లర్క్ పోస్టులకు రూ. 10 నుంచి రూ. 20 లక్షలకు అమ్ముకున్నది నిజం కాదా అని సూటిగా ప్రశ్నించారు. తమ యూనియన్ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ గత 40 ఏళ్లుగా కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషించిన విషయం మర్చిపోవద్దన్నారు. గుర్తింపు సంఘ ఎన్నికల్లో టీబిజికెఎస్ ఓటమి తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నువ్వు ప్రయత్నాలు చేయలేదా అని ప్రశ్నించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఐఎన్టియుసి, ఆ సంఘ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ను విమర్శిస్తే ఊరుకునేది లేదని, సరైన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన మడత



**ఇల్లందు, ఫిబ్రవరి 10, ప్రజాజ్యోతి:**



గత రెండు రోజులుగా జెకె కాలనీలోని సిఈఆర్ క్లబ్ గ్రౌండ్ లో కొనసాగుతున్న పరశురామ్ మెమోరియల్ యూత్, ఆర్ అండ్ ఆర్ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెకె కప్ మూడవ రోజు క్రికెట్ పోటీలను సోమవారం ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను ప రి చయం చేసుకొని కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులు నూతన ఉత్సాహాన్ని నింపారు. మడత వెంకట్ గౌడ్ మాట్లా డుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుడ్యానికి ఎంతగానో తోడ్పడతాయన్నారు. క్రీడా పోటీలలో గెలుపోటములు సహజమని, గెలిచినవారు గర్వపడవద్దని, ఓడినవారు నిరుత్సాహ పడకుండా, ఓటమికి గల కారణాలను తెలుసుకొని మరల అవి పునరావృతం కాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. పరశురాం మెమోరియల్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లా స్థాయిల టెన్నిస్ బల్ క్రికెట్ పోటీలను ఇల్లందులో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. క్రికెట్ పోటీల నిర్వహకులు, ఏక్తా హౌస్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాస వినతి

**టేకులపల్లి,ఫిబ్రవరి 10,ప్రజాజ్యోతి :**



మండలంలోని బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు పై అవిశ్వాస తీర్మానం కోరుతూ సొసైటీ డైరెక్టర్లు సోమవారం జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షిద్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు గుడిపూడి కృష్ణార్జునరావ్,కంభంపాటి శ్రీనివాస్ చౌదరి, ఉల్లోజి ఉదయ్, లక్కినేని శ్యామ్, మోహన్ రావు, బాలాజీ, కుమ్మరి లావణ్య, బానోత్ ఇస్తారి, చీమల లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## ఉద్యోగిని వేధిస్తే ఎంతటివరైనా సహించేది లేదు



*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి ):*

మాదిగ ఉద్యోగిని వేధిస్తే ఎంతటివరైనా సహించేది లేదు అని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా మాదిగ పెరియార్ హెచ్చరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచల నియోజకవర్గంలో విధులు నిర్వహిస్తున్న మాదిగ ఉద్యోగిపై ఉద్దేశపూర్వకంగా విపక్షత ధోరణితో కొంతమంది ప్రవేటు వ్యక్తులతో బురద జలాలని ప్రయత్నం చేస్తున్నారని,ఆధిపత్య భావజాలం కలిగిన వ్యక్తులు ఎవరైనా సహించేది లేదని, మాదిగ ఉద్యోగి వ్యక్తిగత విలువలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న వారికి తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. మాదిగ ఉద్యోగి కాబట్టే కావాలని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులతో మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మా మాదిగ ఉద్యోగికి అండగా ఎమ్మార్పీఎస్ ఉంటుందని, జిల్లా కలెక్టర్ చేత అనేకసార్లు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు పొందిన చరిత్ర తనకు ఉందని గుర్తు చేశారు. మాదిగ ఉద్యోగి ఉద్యోగానికి ఆటకం కలిగిస్తే పోరాటానికి సిద్ధం అని హెచ్చరించారు. ప్రభు త్వ అధికారులు మాదిగ ఉద్యోగిపై వస్తున్న ఆరోపణలో పట్ల పూర్తి విచారణ చేసి నిజనిర్ధారణ చేయాలని కోరారు.

## యఫ్ యల్ ఎన్ బాలమేళాను ప్రారంభించిన ప్రధాన ఉపాధ్యాయులు

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి ):*

విద్యార్థుల అభివృద్ధి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం తో సాధ్యం అని నన్నపనేని స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశానుసారం యఫ్ యల్ ఎన్ బాలమేళాను జగదీష్ కాలనీ ఎం పి యూ పి యస్ పాఠశాలలో అయన ప్రారంభించారు. యఫ్ యల్ ఎన్ ద్వారా విద్యార్థుల యొక్క కనీస సామర్థ్యాల స్థాయిని పెంచడానికి బోధనోపకరణాలు దోహదపడతాయని తెలియజేశారు. ఒకటి నుండి అయిదు తరగతుల వరకు విద్యార్థులు ప్రదర్శించిన బాలమేళాని తిలకించారు. విద్యార్థులు కనీస సామర్థ్యాలను సాధించడంలో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల పాత్ర కీలకమని తెలియజేశారు.ఈ సందర్భంగా అయన ఉపాధ్యాయులు తయారుచేసిన టిఎల్ఎం ని కూడా సందర్శించి సంతృప్తిని పెద్ద పరుస్తూ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ తల్లిదండ్రులు సహకరించినట్లయితే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాలను మండలంలో ముందు ఉంచడానికి కృషి చేస్తున్నామని,కాలనీవాసులు, తల్లిదండ్రుల సహకారం మరువలేనిది అని తల్లిదండ్రులు ఇదే సహకారాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ రమేష్ చందు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాబా ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి )*

సోమవారం భద్రాచలం పట్టణం లోని శ్రీ షిర్డీ సాయిబాబా సేవా సమితి నూతన కమిటీ ఎన్నికలలో ఆలయ అధ్యక్షులుగా కొమ్మనాపల్లి ఆదినారాయణ ఏకగ్రీవం గా ఎనుకున్నట్లు ఆలయ కమిటీ ఎన్నికల అధికారి కురిచేటి శ్రీనివాసరావు తెలియజేశారు.ఆలయ కమిటీ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శి పదవికి అబ్బినేని శ్రీనివాసరావు, కుంచాల రమేష్ పోటీపడగా అబ్బినేని శ్రీనివాసరావుని 9 మంది బలపరిచగా,కుంచాల రమేష్ కి ఎవరూ బలపరచగాపోగా అబ్బినేని శ్రీనివాసరావును ప్రధాన కార్యదర్శి ఎన్నికను ధృవీకరించినట్లు కురిచేటి శ్రీనివాసరావు తెలిపారు. కోశాధికారిగా గొర్ల వెంకటేశ్వరరావు,ఉపాధ్యక్షులుగా మాగంటి శ్రీనివాసవరప్రసాద్,కొమ్మనాపల్లి వెంకటరమణ,సహాయ కార్యదర్శిగా మందరపు లక్ష్మీ నాగరాజు, గౌరవ అధ్యక్షులుగా కురిచేటి శ్రీనివాసరావు, తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి ఎనుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారితో త్వరలో ప్రమాణ స్వీకారం ఉంటుందని సాయిబాబా ఆలయ ఎన్నికల అధికారి కురిచేటి శ్రీనివాసరావు తెలిపారు.ఈ సమావేశంలో సభ్యులు శ్రీ గంజి రామ్మోహన్రావు( చిట్టిబాబు )తదితరులు పాల్గొన్నరు.



# ఇల్లందు మోడల్ మార్కెట్ ను సందర్శించిన ఎమ్మెల్యే





*ఇల్లందు, ఫిబ్రవరి 10, ప్రజాజ్యోతి:*

ఇల్లందు మోడల్ మార్కెట్ ను సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించారు. మోడల్ మార్కెట్ ప్రహరీ గోడ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, చిరు వ్యాపారస్తుల కోసం షెడ్లు నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ కూరగాయలు విక్రయిస్తూ ఇబ్బందులు పడే వ్యాపారస్తుల కోసం పట్టణంలో అన్ని వసతుల తో మోడల్ మార్కెట్ నిర్మించామన్నారు. మార్కెట్ భవనంలోకి కింది ఫ్లోర్లో ఉన్న గదులు కూరగాయల వ్యా పారస్తులకు కేటాయించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ని యోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎం పీటీసీ పూనెం సురేందర్, మాజీ స ర్పంచ్ రాము, నాయకులు పెండ్యాల రాజు, శివ, ఉల్లింగ సతీష్, మూతి కృ ష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలు సహకరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన





*కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి*

భద్రాచలం సారపాక గ్రామపంచాయతీల లో పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఆమోదం, అభ్యంతరాల స్వీకరణ పై జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అధ్యక్షతన సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 30వ తేదీన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం భద్రాచలం, సారపాక గ్రామపంచాయతీలో పోలింగ్ కేంద్రాల గుర్తింపు , ఆమోదం అభ్యంతరాల స్వీకరణ ఫిబ్రవరి 9 నుండి13వ తేదీ వరకు పూర్తి చేయుటలో రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీలో 41 వేల ఎనిమిది మంది ఓటర్లు కు గాను 60 పోలింగ్ కేంద్రాలు , సారపాక గ్రామపంచాయతీ పరిధిలో 19045 మంది ఓటర్ల కు గాను 36 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు . ఈనెల 11 న మండల స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని, ఏదైనా పోలింగ్ కేంద్రాల గుర్తింపు లో అభ్యంతరాలు లేదా ఓటర్లకు దూరంగా ఉన్నట్లయితే లిఖిత పూర్వకంగా స్థానిక ఎంపీడీవోలకు 12 న అభ్యంతరాల పరిశీలన ఫిబ్రవరి 14వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్షి , జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, నేషనల్ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ మరియు సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్ధారణకు తెమడ శాంపిల్స్ సేకరణ అవగాహన



*టేకులపల్లి, ఫిబ్రవరి 10,ప్రజాజ్యోతి :*

మండలంలోని సులానగర్ ప్రాథమిక వైద్యశాల డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలకు నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన , అనుమానితులకు క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు తెమడ శాంపిల్స్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి రక్త ప్రసరణ జరగని గోరు వెంట్రుకలకు తప్పించి శరీరం లోని అన్ని భాగాలకు సోకడంతోపాటు ఎక్కువగా ఊపిరితిత్తులకు క్షయ వ్యాధి సోకుతుందని ఈ క్షయ వ్యాధి ఒక వ్యక్తి శరీరంలో స్వతహాగా పుట్టదని క్షయ వ్యాధితో ఉన్న వ్యక్తి దగ్గడం,తుమ్మడం బహిరంగగా మాట్లాడడం బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయడం ద్వారా గాలిలో కలిసిన తుంపర్ల వలన ఆరోగ్యవంతులకు ఈ క్షయ వ్యాధి సోకుతుందని ఒక క్షయ వ్యాధిగ్రస్తుడు సగటున 15 మంది ఆరోగ్యవంతులకు ఈ టీబి వ్యాధిని అంటిస్తాడని కాబట్టి సమాజంలోని ప్రజలందరూ ఈ వ్యాధిపై అవగాహన ఖచ్చితంగా పెంచుకొని చర్చించుకొని అయినా తెలిపారు. ఈ వ్యాధిని అంతం చేయడానికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.అన్ని రకాల వయసు వారికి వచ్చే ఈ వ్యాధి ముఖ్యంగా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారికి పోషకాహార లోపం ఉన్నవారికి మురికివాడల్లో నివాసం ఉండే వారికి కలుషితమైన గాలిలో నివసిస్తున్న, పనిచేస్తున్న వారికి పొగ త్రాగే వారికి గుట్కాలు తినేవారికి ఎక్కువ శాతం ఈ వ్యాధి సోకుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా 15 రోజులకు మించి దగ్గు జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం చంకల్లో గజ్జల్లో మెడ చుట్టూతా గడ్డలు దగ్గినప్పుడు రక్తం పడటం ఆయాసం లాంటి లక్షణాలు ఉన్న వారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపించుకుని త్వరితగతిన మందులు వాడినట్లయితే మరణం సంభవించకుండా ఉంటుందని, ఇతరులకు ఈ వ్యాధి సోకకుండా అరికట్టవచ్చని తెలిపారు. అంతేకాక ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన నిర్ధారణ పరీక్షలు చేసి ఖరీదైన సురక్షితమైన మందులు ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు కల్చర్ పరీక్ష చేసి ఆ వ్యాధిగ్రస్తుడికి ఏ రకమైన మందులు ఇస్తే తగ్గుతుందో కచ్చితంగా అవే మందులు ఇస్తారు.అని సాధారణ టీబి కి అయితే ఆరు నెలలు డ్రగ్ రెసిస్టెన్స్ వచ్చిన ముదిరిపోయిన టీబీ కి 18 నెలలు వ్యక్తి బరువును బట్టి చికిత్స అందించడంతో పాటు వ్యాధిగ్రస్తుడు మందులు వాడే కాలానికి పోషకాహార నిమిత్తం ప్రతి నెల 1000 రూపాయలు కూడా రోగి బ్యాంక్ అకౌంట్లో జమ చేస్తారని తెలిపారు. వ్యాధి తగ్గేంత వరకు నిపుణులైన వ్యక్తుల సూచనలు సలహాలు రోగికి ఇవ్వడం జరుగుతుందని అంతేకాక ఆ కుటుంబంలోని మిగతా వ్యక్తులకు భవిష్యత్తులో క్షయ వ్యాధి రాకుండా ఉండడానికి ముందస్తు చికిత్స అందజేస్తారు. ఇలాంటి సౌకర్యాలు అన్నీ కూడా కేవలం ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే పూర్తి ఉచితంగా లభిస్తాయని వైద్యాధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, ఇల్లందు టీబి యూనిట్ అధికారి శంకర్, పంచాయతీ కార్యదర్శులు పవిత్ర, శ్వేత, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ ,నాగుబండి వెంకటేశ్వర్లు ,కౌసల్య సింగ్ ,ఏఎన్ఎం అరుణకుమారి ,అంగన్వాడి టీచర్లు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే





**భద్రాచలం ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి) :**

భద్రాచలం పట్టణంలోని బ్రిడ్జి రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సింధు చెవి, ముక్కు ,గొంతు, స్కిన్, జనరల్ హాస్పిటల్ ను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం డాక్టర్స్ ఒపి కన్సల్టేషన్ రూంల ను ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ పి.రాజశేఖర్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి , జనరల్ వార్డ్ లను డాక్టర్ అక్కినేని లోకేష్ , ఫార్మసీ ను ది కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ పరిమి సోమశేఖర్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.అనంతరం ప్రముఖ ఈ యాన్ టి వైద్యులు డాక్టర్ మహమూద్ పాషా అవసరమైన వారికి ఎండోస్కోపీ పరీక్ష ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు ఈ యాన్ టి సర్జన్ డాక్టర్ మహమ్మద్ పాషా,చర్మవ్యాధులు వైద్యులు డాక్టర్ శ్రీను నాయక్ , డాక్టర్ ఉదయ్ , ప్రముఖ ఈ యాన్ టి డాక్టర్ ఎల్ సురేష్ కుమార్, కంటి వైద్యులు డాక్టర్ నారాయణ , ది కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పరిమి సోమశేఖర్, సభ్యులు మురళి, హాస్పిటల్ నిర్వాహకులు కొప్పుల.మురళి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఐటీడీఏలో రేపు జాబ్ మేళ

### – ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం ఐటీడీఏలోని యూత్ ట్రైనింగ్ సెంటర్లో బుధవారం ఉమ్మడి జిల్లా పరిధిలో గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రయివేట్ రం గంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించడం జ రుగుతుందని ఐటీడీఏ పీవో రాహుల్ సోమవారం తెలిపారు. ఈ జాబ్ మేళ 12న ఉదయం 9 గంటలకు యూత్ ట్రైనింగ్ సెంటర్లో జరిగే ఇంటర్వ్యూకు నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హత పత్రాలతో పాటు ఆధార్, కులధృవీకరణ జిరాక్స్ లతో హాజరుకావాలని, మెడప్లస్, నవత రోడ్డు ట్రాన్స్పోర్టు, శ్రీరామ్ఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు, ఐటీసీ ప్రథమ్ సంస్థ ద్వారా బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణలను రెండు నెలల భోజన వసతితో పాటు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ, డిప్లమో ఇన్ ఫార్మసీ, డిప్లొమో, పీజీ, బీటెక్ తదితర విద్యార్హతలు కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 81799 25586, 8302608095లను సంప్రదించాలని పీవో కోరారు.

## భౌతిక రసాయన శాస్త్ర టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన ఎన్.గీత




**టేకులపల్లి,ఫిబ్రవరి 10,ప్రజాజ్యోతి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరమ్ భౌతిక రసాయన శాస్త్ర సబ్జెక్టు టాలెంట్ టెస్ట్ ను సోమవారం నిర్వహించారు . ఈ టాలెంట్ టెస్టు లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి పదవ తరగతి విద్యార్థిని నెల్లూరి గీత మంచి ప్రతిభ కనబరిచి ప్రధమ బహుమతి కైవసం చేసుకుంది. అనంతరం రాష్ట్రస్థాయి పోటీకి అర్హత సాధించినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, టేకులపల్లి హెచ్ఎం మెరుగు శ్రీనివాస్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎం మోహ న్ రావు, ప్రత్యేక శ్రద్ధ చూపించిన వారిని ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

## విలేకరి సంతు మృతి

**గుండాల, ప్రజాజ్యోతి**





11. గత 15. గత 15 రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ గుండాల మండల కేంద్రానికి చెందిన యువకుడు విలేఖరి సంతు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి గుండాల మండల కేంద్రానికి చెందిన రాచకొండ సంతోష్ కుమార్. 33 గత 15 రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతు సోమవారం ఖమ్మంలోని ప్రవేట్ వైద్యశాలలో మృతి చెందాడు అనారోగ్యంతో బాధపడుతున్న సంతోష్ కుమార్ ను తల్లిదండ్రులు ఖమ్మం వరంగల్ వివిధ ప్రవేట్ హాస్పిటల్ లో వైద్యం అందించినప్పటికీ పరిస్థితి విషమించి సోమవారం సాయంత్రం మృతి చెందాడు సంతోష్ కుమార్ జత కొంతకాలంగా వివిధ పత్రికలలో విలేకరుగా పనిచేస్తూ మండలంలో ప్రతి ఒక్కరికి సూపర్ చిత్రుడుగా ఉన్నాడు సంతోషం మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గుండాల మండల కేంద్రం చెందిన యువకులు పలువురు కంటతడి పెట్టుకున్నారు మూర్తునికి భార్య కూతురు ఉన్నారు.

## భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ



**భద్రాచలం, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్ కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు.తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

# కనకదుర్గ దేవాలయంలో (పెద్దమ్మతల్లి గుడి) ఘనంగా శివాలయం విగ్రహ ప్రతిష్ట పూజలు

**పాల్వంచ, ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి ):**




తెలంగాణా రాష్ట్రంలోనే పేరొందిన పాల్వంచ మండలం పరిధిలోని కేశవాపురం – జగన్నాధపురం గ్రామంలోని కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మతల్లి గుడి) ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ట తోపాటు మహాకుంబాభిషేఖం, కల్యాణ మండపం, అన్నదాన సత్రం ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గత ఐదు రోజులుగా జరుగుతున్న పూజలు సోమవారంతో ముగిశాయి,సోమవారం మాఘ శుద్ధ త్రయోదశి సందర్భంగా స్థిర మంత్రం,విగ్రహ శిఖర ప్రతిష్ట, కుంభాభిషేఖం, ధ్వజస్తంభ ప్రతిష్ట,మహాన్నదాన కార్యక్రమం తోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు,సచ్చిదానంద సరస్వతి స్వామీజీ ఆశీర్వాదం పొందిన కొత్వాల పెద్దమ్మతల్లి గుడిలో శివలింగ ప్రతిష్టకు వచ్చిన తుని తపోవనం పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామీజీ వారిని కొత్వాల కలిసి ఆశీర్వాదం పొందారు,ఈ కార్యక్రమాల్లో పెద్దమ్మతల్లి గుడి మాజీ చైర్మన్ మహీపతి రామలింగం, మాజీ డైరెక్టర్లు ఆచార్యులు, చింతా నాగరాజు, గంధం వెంగళరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, నాయకులు సందు ప్రభాకర్, బాదార్ల జోషి, శ్రీకాంత్, బానోత్ బాలాజీ, గంధం నర్సింహారావు, కాపర్తి వెంకటాచారి, తిరుమల రమేష్, స్క బాషా, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి

**టేకులపల్లి,ఫిబ్రవరి 10,ప్రజాజ్యోతి :**



కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షకులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన చట్టా లను రద్దు చేయాలని టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెంటర్లో జరుగు టి యు సి ఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి. జరుపుల సుందర్ డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని టి యు సి ఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి. జరుపుల సుందర్ కార్మికులకు పిలుపున్నిచ్చారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు చెప్పిందొకటి గెలిచాక చేసేది ఒకటి కార్మిక చట్టాలను తుంగలో తొక్కి బడా పెట్టుబడిదారులకు ఉపయోగపడే చట్టా లను చేస్తున్నారని ఆరోపించారు. అన్ని వర్గాల కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తా చేస్తాను అనే మాట ఇంతవరకు చేయలేదని ఆయన ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కర్షకులకు చేస్తున్న వ్యతిరేక చ ట్టాలను తిప్పికొట్టేందుకు ఈ మహాసభ దోహదపడుతుందని వారన్నారు. మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా మహాసభ కరపత్రం ఈకార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ జిల్లా నాయకులు గుగులోతు మదార్. నాయకులు గాంధీ,రాజేష్, సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్బిఐ సర్వీస్ పాయింట్ ను ప్రారంభించిన - కోరం సురేందర్



*టేకులపల్లి,ఫిబ్రవరి 10,ప్రజాజ్యోతి :*

మండలంలోని కొత్తతండ పంచాయతీ నందు బాణోత్ లక్ష్మణ్ నాయక్ నూతన మిని ఎస్బిఐ సర్వీస్ పాయింట్ను జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవా నాయక్, మహిళా ఉపాధ్యాయురాలు బండ్ల రజినీ ,నాయకులు బాలకృష్ణ, వినయ్, ముచ్చ సుధాకర్,బండ్ల శ్రీనివాసరావు, జింకల రాజు, బన్సి లాల్, సర్దార్, సుఖ్యా, సరిరాం, రమేష్,మంజ్యా,సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం నిర్లక్ష్యం మద్యం మత్తు ప్రమాదాన్నికి కారణం



*టేకులపల్లి, ఫిబ్రవరి 10,ప్రజాజ్యోతి :*

టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామంలో అతివేగం నిర్లక్ష్యంగా మ ద్యం మత్తులో ఇంట్లోకి తీసుకువెళ్లిన ట్రాక్టర్ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కొత్త తండా గ్రామానికి చెందిన భానోత్ ఖీమాలాల్ ఆదివారం రాత్రి మద్యం మత్తులో ట్రాక్టర్ని అతివేగంగా నడిపి అదుపు చేయలేక బొమ్మనపల్లి ఆంజనేయ స్వామి సమీపంలో భూక్య కళ్యాణ్ ఇంటిపైకి దూసుకుపోయినదని తెలిపారు. తడికల అడ్డు రావడంతో ట్రాక్టర్ ఆగిపోయినదని లేకపోతే ఇంట్లో ఉన్న తల్లి కోటి, కొడుకు కళ్యాణ్ లకు ఘోరమైన ప్రమాదానికి గురయ్యే వారని అదృష్టవశాత్తు తడికెల వల్ల ప్రాణాలతో బయటపడ్డారు అని వారు తెలిపారు. ఘటన స్థలానికి పెట్రోలింగ్ పోలీసులు వచ్చి పరిశీలించి టాక్టర్ను పోలీస్ స్టేషన్ కు తరలించాలని తెలిపారు.

## దొడ్డి కొమరయ్య సినిమా వాల్పోస్టర్ని ఆవిష్కరణ



*పాల్వంచ, ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి ):*

పాల్వంచ లోని వనమా స్వగృహం నందు, భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అంటూ తెలంగాణ ప్రజల కోసం ప్రాణాన్ని అర్పించిన దొడ్డి కొమరయ్య,జీవిత చరిత్రపై సినిమా నిర్మాణంలో భాగంగా ఈనెల 11వ తేదీన కొత్తగూడెం టౌన్ లో ఉన్న బీసీ భవనంలో దొడ్డి కొమరయ్య సినిమా వాల్పోస్టర్ని ఆవిష్కరిస్తున్నారు. అందులో భాగంగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా మాజీ మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ గౌరవాధ్యక్షులు పామర్తి అంకినీడు ప్రసాద్ గౌడ్, జిల్లా చైర్మన్ దూడల బుచ్చయ్య, జిల్లా కమిటీ మెంబర్స్ మహేష్ గౌడ్, దొడ్డి కొమరయ్య సినిమా డైరెక్టర్ ఎం సేనాపతి కలిసి ఆహ్వానించారు.

# కుటుంబ సమేతంగా శివాలయ ప్రతిష్టలో వనమా



*పాల్వంచ, ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి ):*

పాల్వంచ లోని పెద్దమ్మ గుడి ప్రక్కన జరుగుతున్న శివాలయ ప్రతిష్ఠ కార్యక్రమానికి విచ్చేసిన ఎక్స మినిస్టర్ వనమా కుటుంబసభ్యులు,శివాలయం లో స్వామి వారి విగ్రహాలు మరియు మకర తోరణం స్వయముగా ఊరేగింపుగా తీసుకువచ్చిన వనమా కుటుంబ సభ్యులు.

## పరమేశ్వరి జ్యుయలరీ నాంపల్లి వేణు కుమారుడి వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న-కొత్వాల



*పాల్వంచ, ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి ):*

ప్రముఖ వ్యాపారస్తులు, పరమేశ్వరి జ్యుయలరీ అధినేత నాంపల్లి వేణుగోపాల్ కుమారుడు రాఘవేంద్ర వివాహ రిసెప్షన్ సందర్భంగా రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు,ఈ కార్యక్రమంలో కాపర్తి వెంకటాచారి, బ్యాంకు చారీ, మాలోత్ కోటినాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వే తప్పుల తడక

*టేకులపల్లి, ఫిబ్రవరి 10, ప్రజాజ్యోతి :*



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే తప్పుల తడక అని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మల వరప్రసాద్ ఆరోపించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్ లో ప్రవేశపెట్టిన కుల గణన సర్వే రిపోర్టును బీసీల సంఘాలేతో పాటు రాజకీయ పార్టీలు ఒప్పుకోవడం లేదన్నారు. బీసీలకు అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం పెరుగుతున్న జనాభాను పరిగణలోకి తీసుకోకుండా జనాభా లెక్కలను తగ్గించి లెక్కలు చూపించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సబబు కాదని ఆయన విమర్శించారు. పూర్తి సర్వే చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన తెలి పారు.కుల గణన సర్వే ఇదేనని తప్పుడు రిపోర్టును సభలో ప్రవేశపెట్టి బీసీలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు.

# మార్పు కోసమే కొల్లి ఫౌండేషన్ ప్రయత్నం

**ఒత్తిడిని జయించి ఉత్తీర్ణతను సాధించాలి**

**పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ పంపిణీ**

**కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పన చౌదరి**



*చుంచుపల్లి, ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి :*

విద్యా, ఉద్యోగం, ఉపాధి రంగాలలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్ని ప్రయత్నాన్ని ప్రారంభించామని ప్రతీ ఒక్కరికి ఫౌండేషన్ ద్వారా చేయూతనందిస్తూ వారిలో మార్పు కోరేందుకు



క`షి చేస్తున్నట్లు కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పన చౌదరి అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్వారం, హెమచంద్రాపురం, పెనగడప, రుద్రంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సుమారు 250 మందికి పరీక్ష ఫ్యాడ్ లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా మానసిక ఉల్లాసంతో పరీక్షలు రాసి అత్యధిక మార్కులను తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాలలో పరీక్షలకు అనుగుణంగా విద్యార్థులు ఏ మేరకు సంసిద్ధులయ్యారో... సంబంధిత ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో దాగిన భయాందోళన ప్రారద్రోలాలని పరీక్షలు పకడ్బందీగా రాసి ఉత్తీర్ణత సాధించచి ఉపాధ్యాయులకు, పిల్లల తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ రూప్లా నాయక్, వాలంటీర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి మెడలో గొలుసు చోరి

**దొంగను పట్టుకుని స్థానికులు దేహ శుద్ధి..**

**పోలీసులకు అప్పగింత**

*కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి :*

పట్టపగలే ఓ యువతి మెడలో గొలుసు చోరి చేసి పారిపోతుండగా అక్కడున్న స్థానికులు అతనిని చాకచక్యంగా పట్టుకుని దేహశుద్ధి చేసి కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. హన్మకొండ వెళ్లేందుకు తమ కుటుంబ సభ్యులతో ఓ యువతి కొత్తగూడెం ఆర్ టిసి బస్టాండ్లో బస్సు ఎక్కింది. బస్సు బయలుదేరేందుకు సిద్ధంగా ఉన్న తరుణంలో మూలమలుపు తిరిగేలోపు ఆ యువతి మెడలో గొలుసు చోరి చేసి పారిపోయేందుకు ప్రయత్నించిన యువకుడిని అక్కడున్న కొందరు స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి అతని వద్ద నుంచి బంగారు గొలుసును తీసుకుని సంబంధిత యువతికి అప్పగించారు. తక్షణమే సంబంధిత వన్ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు చోరిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

